సంపుటి :02 సంచిక :241 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

గురువారం 27, నవంబర్ 2025




## అందుబాటులోకి 'టీ-పోల్' యాప్

- ఎన్నికల వేళ ఈసీ సరికొత్త ప్రయోగం
- యాప్ ద్వారా ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం
- పోలింగ్ కేంద్రాలను సులభంగా తెలుసుకోవచ్చు
- ఎలక్షన్ ఇబ్బందులపై ఫిర్యాదులకు వెసులుబాటు

05




# ఖర్చుపై పరిమితి

- అభ్యర్థుల ఖర్చు, నామినేషన్ పత్రాలపై స్పష్టత

- సర్పంచ్ అభ్యర్థి రూ.1.50 లక్షలు..
- వార్డు అభ్యర్థి రూ.30 వేలలోపు ఖర్చు చేయవచ్చు
- ఖర్చు చేసిన ప్రతి దానికి బిల్లులు, రశీదులు భద్రపరచాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఐదేళ్లపాటు పోటీకి అనర్హత

పల్లె పాలన పారదర్శకంగా, నీతివంతంగా ఉండేలా చూడటం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని తగ్గించి, ఆర్థికంగా బలహీనంగా ఉన్న సమర్థవంతమైన నాయకులు కూడా పోటీ చేసేందుకు వీలు కల్పించాలనే ఆకాంక్షతో ఈసీ, పోటీ చేసే అభ్యర్థులు పాటించాల్సిన నియమాలను కఠినతరం చేసింది. సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు సమయంలో సమర్పించాల్సిన పత్రాలు, డిపాజిట్ వివరాలు, ముఖ్యంగా ఎన్నికల వ్యయంపై గరిష్ఠ పరిమితులను స్పష్టంగా నిర్దేశించింది. నిర్దేశించిన పరిమితిని మించి ఒక్క రూపాయి ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా కఠిన చర్యలు తీసుకుంటామని, దీనికితోడు ఐదేళ్ల పాటు పోటీకి అనర్హత విధించే అధికారం ఉంటుందని ఈసీ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

—అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02

### మహబూబ్ పట్నం
## ఎన్నికలపై స్టే

- గ్రామంలో మూడే ఎస్టీ కుటుంబాలు.. ఆరుగురు ఓటర్లు
- వారికి సర్పంచ్, మూడు వార్డు స్థానాలు రిజర్వ్
- అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్

05



### మహా జాతరకు
## పదివేల మందితో బందోబస్తు

అమ్మవార్ల దర్శనానికి 8 క్యూ లైన్ల ద్వారా భక్తులకు అనుమతి

- మూడు గేట్ల ద్వారా భక్తులను బయటకు పంపే ఏర్పాట్లు
- ఈసారి మేడారం జాతరకు కోటి 50 లక్షల మంది వచ్చే అవకాశం
- సమన్వయంతో జాతరను విజయవంతం చేద్దాం
- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

03

### 52 సమస్యాత్మక
## జీపీలు

02

- జిల్లాలో మొత్తం 210 గ్రామపంచాయతీలు, 1986 వార్డులు
- మొదట విడతలో మూడు మండలాల్లో ఎన్నికలు
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



## నామినేషన్ల కోలాహలం

- తొలి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో మొదలైన నామినేషన్ల స్వీకరణ
- ప్రతి జిల్లాలో సర్పంచ్, వార్డు స్థానాలకు మొదటి రోజే దాఖలైన నామినేషన్లు
- నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థుల ఉత్సాహం

02

■ తొలి విడత నాలుగు మండలాల్లో..
■ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి

# 80 నామినేషన్ల దాఖలు

అక్షరదర్బార్, భూపాలపల్లి: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామ పంచాయతీలకు 45, అలాగే 712 వార్డులకు 35 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.
మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను ఈ నెల 27వ తేదీ ఉదయం



10.30 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్దిష్ట సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ, ఎంసిసీ టీములు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలు నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఏదేని ఫిర్యాదులకు 24 గంటలు పని చేయు విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.


## ఘనంగా సన్మానం



అక్షర దర్బార్, శాయంపేట : నూతనంగా ఎన్నికైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి రఘువర్మ,కొమ్ముల వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు వరదరాజులు,చింతల రవిపాల్, రాజేందర్, కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుపై పరిమితి

■ అభ్యర్థుల ఖర్చు, నామినేషన్ పత్రాలపై స్పష్టత
■ సర్పంచ్ అభ్యర్థి రూ.1.50 లక్షలు..
■ వార్డు అభ్యర్థి రూ.30 వేలలోపు ఖర్చు చేయవచ్చు
■ ఖర్చు చేసిన ప్రతి దానికి బిల్లులు, రశీదులు భద్రపరచాలి
■ నిబంధనలు ఉల్లంఘిస్తే ఐదేళ్ల పాటు పోటీకి అనర్హత




అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా తాజాగా రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విడుదల చేసింది. పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు సమయంలో సమర్పించాల్సిన పత్రాలు, నామినేషన్ డిపాజిట్ వివరాలు, ఎన్నికల ఖర్చుపై గరిష్ట పరిమితులను స్పష్టం చేసింది. అభ్యర్థులు కచ్చితంగా కులం ధ్రువీకరణ పత్రం, అభ్యర్థిని ప్రతిపాదించే అభ్యర్థి ఓటరు గుర్తింపు కార్డు, ఇంటి పన్ను రశీదు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ ఖాతా, నామినేషన్ డిపాజిట్ రశీదు జిరాక్సు కాపీలు అంజేయాలి.

**- డిపాజిట్ వివరాలు**

సర్పంచ్ పదవికి పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.2 వేలు, ఎస్సీ/ఎస్టీ /బీసీ అభ్యర్థులు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలి. అలాగే వార్డు మెంబర్ పదవికి పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.వెయ్యి, ఎస్సీ/ఎస్టీ/బీసీ అభ్యర్థులు రూ.వెయ్యి చొప్పున డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది.

**- ఖర్చుపై గరిష్ఠ పరిమితి**

ఎన్నికల సంఘం సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు మెంబర్ రూ.30 వేలు ఖర్చు పెట్టేందుకు గరిష్ఠ పరిమితి విధించింది. అభ్యర్థులు తమ నామినేషన్ ఉపసంహరణ జరిగిన రోజు నుంచి ఫలితాలు వెలువడిన రోజు వరకు చేసిన ప్రతి పైసా ఖర్చు వివరాలను తప్పనిసరిగా లెక్కల్లో పొందుపరచాలి. ఈ మార్గదర్శకాలు పాటించడం ద్వారా, ఆర్థికంగా బలహీనంగా ఉన్న సమర్థవంతమైన నాయకులు కూడా పోటీ చేయడానికి అవకాశం లభిస్తుందని ఎన్నికల సంఘం ఆకాంక్షిస్తోంది.

**- అన్నీ దాచుకోవాలి**

అభ్యర్థులు ఖచ్చితంగా పాటించవలసిన మార్గదర్శకాలను ఎన్నికల సంఘం ఈ సందర్భంగా మరో సారి నొక్కి చెప్పింది. ప్రతి అభ్యర్థి తమ ఎన్నికల వ్యయానికి సంబంధించిన దైనందిన వివరాలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నిర్వహించాలి. ఖర్చులకు సంబంధించిన అన్ని బిల్లులు, వోచర్లు సక్రమంగా ఉంచాలి. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎప్పుడైనా తనిఖీకి వచ్చినా, ఈ వివరాలను సమర్పించడానికి సిద్ధంగా ఉండాలి. అంతేకాకుండా, ఎన్నికల ప్రచారం కోసం బహిరంగ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు, వాటికి సంబంధించిన ఖర్చు వివరాలను కూడా ఈ వ్యయ పరిమితిలోనే లెక్కించాలి. నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలకు, ఖర్చు వివరాలకు పొంతన లేకపోతే, అభ్యర్థిపై చర్యలు తీసుకోవడానికి ఎన్నికల సంఘం వెనుకాడదు. ఈ మార్గదర్శకాలు ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని తగ్గించి, నిజాయితీగా ప్రజా సేవ చేయాలనుకునే వారికి మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు.

**- తప్పుడు లెక్కలు చూపితే చర్యలు**

ఏ అభ్యర్థి అయినా నిర్దేశించిన ఖర్చు పరిమితిని ఉల్లంఘించినా, లేదా ఖర్చు వివరాలను దాచిపెట్టి తప్పుడు లెక్కలు చూపినా, వారిపై కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. వ్యయ పరిమితిని మించినట్లుగా లేదా తప్పుడు లెక్కలు సమర్పించినట్లుగా రుజువైతే, ఆ అభ్యర్థి ఎన్నిక ఫలితాలు ప్రకటించినప్పటికీ అనర్హుడవుతారు. దీనికి తోడు, ఆ అభ్యర్థిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు అవకాశం ఉంది. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి, ఆ అభ్యర్థిని రాబోయే ఐదేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత విధించే అధికారం కూడా ఎన్నికల సంఘానికి ఉంది. ఈ నిబంధనలతో పల్లె పాలనను నీతివంతంగా ఉండేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తున్నది.




# నామినేషన్ల కోలాహలం

■ తొలి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో మొదలైన నామినేషన్ల స్వీకరణ
■ సర్పంచ్, వార్డు స్థానాలకు మొదటి రోజు దాఖలైన నామినేషన్లు
■ నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థుల ఉత్సాహం




అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. వెను వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని స్పష్టం చేసింది. దీంతో తొలి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీల్లో ఉదయం 10.30 నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలైంది. సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో నామినేషన్ పత్రాల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాల నుంచి నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థులు ఉత్సాహం కనబరుస్తున్నారు. రాష్ట్రంలో తొలివిడతలో 4,236 సర్పంచ్, 37,450 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలిరోజు నామినేషన్ల స్వీకరణ కోలాహలం కనపడింది. హనుమకొండ జిల్లాలో తొలి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపురం మండలాల్లో ఎన్నికల అధికారులు గురువారం నామినేషన్ల స్వీకరించారు. వరంగల్ జిల్లాలో మొదటి విడతలో పంచాయతీ ఎన్నికలు జరిగే వర్ధన్నపేట రాయపర్తి పర్వతగిరి మండలాల్లో ఎన్నికల అధికారులు సర్పంచ్, వార్డు స్థానాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. ములుగు జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే ఏటూరునాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో సర్పంచ్ స్థానాలకు 22, వార్డు స్థానాల నుంచి 20 నామినేషన్లను దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే గణపురం, గోరికొత్తపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో సర్పంచ్ స్థానాలకు 45, వార్డు స్థానాల నుంచి 35 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. జనగామ జిల్లాలో తొలి విడత ఎన్నికలు జరిగే 110 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 108, వార్డు స్థానాలకు 44 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 105, వార్డు స్థానాలకు 41 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు.

# 52 సమస్యాత్మక జీపీలు

■ జిల్లాలో 210 జీపీలు, 1986 వార్డులు
■ మొదట విడతలో మూడు మండలాల్లో ఎన్నికలు
■ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. గురువారం ఆమె గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్ వద్ద మీడియాతో మాట్లాడారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు,1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడత మండలాల్లో క్లస్టర్ల వారిగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 24 క్లస్టర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 74 క్లస్టర్లు ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన ప్పటి నుండి ఎఫ్ ఎస్ టీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు.

# నామినేషన్ల పర్వం షురూ..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: గ్రామ తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. నేటి నుంచి ఈనెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఈనెల 30న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్వో , ఏఆర్వోలుగా గెజిట్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించారు ఎన్నికల అధికారులు. మూడు నాలుగు గ్రామాలను కలిపి క్లస్టర్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో నామినేషన్లు వేసేందుకు ఛాన్స్ కల్పించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులుగా ఆర్వోలు, ఏఆర్వోలు వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల నగదు డిపాజిట్ కూడా వారికే అప్పగించారు. నామినేషన్‌తో పాటు ఫొటో, క్యాస్ట్ సర్టిఫికెట్, నో డ్యూస్ , బర్త్ సర్టిఫికెట్, బ్యాంకు అకౌంట్ నంబర్ జత చేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. అభ్యర్థి అఫిడవిట్‌తో పాటు ఇద్దరు వ్యక్తులు సాక్షి సంతకం పెట్టాలని కోరారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.1000లు... ఇతరులు రూ. 2000 డిపాజిట్ చేయాలని సూచించారు. వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థుల్లో ఎస్సీ, ఎస్టీలకు రూ. 250... ఇతరులు రూ. 500 చెల్లించాలని ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో సర్పంచి పదవి కోసం రెండు నామినేషన్లు దాఖలు చేశారు మెట్టిపల్లి గ్రామానికి చెందిన దర్శనాల రమేష్ బాబు మొట్లపల్లి గ్రామానికి చెందిన నరహరి తొలి నామినేషన్లు పత్రాలను సమర్పించినట్లు ఆర్వో రమేష్ తెలిపారు

# జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

- ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ – 1861 నిబంధనలు అమలులో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదు. నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించరాదు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టరాదు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# ప్రశాంతంగా నిర్వహిద్దాం


- పంచాయతీ ఎన్నికలపై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం




అక్షరదర్బార్, హనుమకొండ: పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా ప్రస్తుతం మూడు విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సీపీ అధికారులతో చర్చించడంతో పాటు, పోలీస్ స్టేషన్ వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని, ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడే వారు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని, ఎన్నికలు జరిగే గ్రామాలను పోలీస్ అధికారులు నిరంతరం సందర్శిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు స్థానిక గ్రామస్తులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రధానంగా ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండంతో పక్క జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది రావడం వుండదని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం మనకు అందుబాటులో వున్న పోలీస్ సిబ్బందిని వినియోగించుకొని ఎన్నికల బందోబస్తు నిర్వహించుకోవాలని, లైసెన్స్ కలిగిన ఆయుధ యజమానులు తమ తుపాకులను సమీప పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేసే విధంగా స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదలైన అంశాలపై సీపీ సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజ మహేంద్ర నాయక్, కవిత, ఏఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్, బాలస్వామి, సురేశ్‌కుమార్, శ్రీనివాస్‌తో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో 46పై విచారణ

- బీసీలకు ఏబీసీడీ కేటగిరీల వారీగా కోటా ఇవ్వాలని పిటిషన్
- పిటిషనర్ తరపు వాదనలు విన్న ధర్మాసనం.. రేపటికి వాయిదా



అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో 46ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించిన జీవో కొన్ని బీసీ కులసంఘాలు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ధర్మాసనం ఎదుట పిటిషనర్ల తరఫున న్యాయవాది సుదర్శన్ వాదనలు వినిపించారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ జరపాలని ధర్మాసనాన్ని కోరారు. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని విన్నవించారు. బీసీల్లో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇప్పించేలా ఆదేశాలివ్వాలన్నారు. వాదనలు విన్న సీజే ధర్మాసనం శుక్రవారం విచారణ జరుపుతామని స్పష్టం చేసింది.



# సిబ్బందికి త్వరలో స్వెట్టర్లు

- నగర మేయర్ గుండు సుధారాణి

అక్షరదర్బార్, వరంగల్: పారిశుద్ధ్య సిబ్బందికి త్వరలో స్వెట్టర్లను అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం అర్ధరాత్రి స్వీపింగ్ యంత్రాల పనితీరుతో పాటు హన్మకొండ చౌరస్తా, పోచమ్మమైదాన్ కూడలి ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి స్వీపింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సిబ్బంది స్వీపింగ్ నిర్వహణ తీరు బాగుందని, గత సంవత్సరం మాదిరిగా శీతాకాలం అయినందున త్వరలోనే సిబ్బందికి స్వెట్టర్లను అందజేస్తామని తెలిపిన మేయర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహా జాతరకు పదివేల మందితో బందోబస్తు

- అమ్మవార్ల దర్శనానికి 8 క్యూ లైన్లు
- మూడు గేట్లు ఏర్పాట్లు
- ఈసారి మేడారం జాతరకు కోటి 50 లక్షల మంది వచ్చే అవకాశం
- జాతరను విజయవంతం చేద్దాం
- ములుగు ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్




అక్షరదర్బార్, ములుగు: వచ్చే జనవరి 28 నుంచి 31వరకు జరగనున్న మేడారం మహా జాతరను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం కలిసి సమన్వయంతో విజయవంతం చేద్దామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గత జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. గురువారం జిల్లా కేంద్రంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీ రవీందర్ తో కలిసి ఎస్పీ పాత్రికేయులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కేకన్ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పదివేల మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని తెలిపారు. జాతర, ఇతర సమయాల్లో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మేడారం జాతర సందర్భంగా పాత్రికేయులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆలోచిస్తామని అన్నారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని, చెడు వ్యసనాలపై యువకులకు అవగాహన కలిగించడానికి కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎస్పీ చెప్పారు. ఇసుక, ఎర్ర మట్టి, ఇతర వస్తువులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, పలు రకాల పశువుల జాతీయ రహదారిపైకి రాకుండా వాటికి సంబంధించిన యజమానులకు ముందు సమాచారం అందించి వినని పక్షంలో పశువులను గోశాలకు తరలిస్తామని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ములుగు జిల్లాలో పలు రకాల పనులు చేయడానికి వచ్చిన సందర్భంలో వారి వివరాలను పూర్తిగా సేకరించాలని అన్నారు.




## పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి

**:ప్రిన్సిపాల్ సింగారం దేవకి**

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : ములుగు మండలం బండారుపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమం నిర్వహించారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ స్థాయిలను నమోదు చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా. మల్లికార్జున్, డా. శ్రీలత, డా. మధుప్రియా, ఏఎన్ఎం సుభాషిణి పాల్గొన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందిస్తామని వైద్యులు తెలిపారు. వారి రోజు వారీ ఆహారంలో ఆకు కూరలు, ప్రోటీన్–విటమిన్‌లతో కూడిన ఆహార పదార్థాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రిన్సిపల్ సింగారం దేవకి మాట్లాడుతూ, విద్యార్థులు వైద్యులు ఇచ్చిన సూచనలు పాటిస్తే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి పదేళ్లు జైలు శిక్ష


- రూ.5వేలు జరిమానా
- భూపాలపల్లి సెషన్ కోర్టు జడ్జి తీర్పు

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: భూపాలపల్లి జిల్లాలో మద్యం మత్తులో భార్యను మరియు కుమారుడిని హత్య చేయాలనే ఉద్దేశంతో గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన కేసులో నిందితుడు మార్తా రాజేష్ రాజీవనగర్ కాలనీ, భూపాలపల్లి నివాసిపై భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్టు లో నేరం రుజువు కావడంతో ఈ కేసులో భూపాలపల్లి జిల్లా కోర్టు నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5వేలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీసిరిశెట్టి సంకీర్త్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా లోతైన, సమగ్ర దర్యాప్తు నిర్వహించిన పోలీసు అధికారులను, కోర్టు కానిస్టేబుల్ సహా సంబంధిత సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రికార్డు లేని డీలర్ల పై చర్యలు తప్పవు..

**పరకాల ఏడీఏ జగదీశ్వర్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల: గురువారం పరకాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల పట్టణ విత్తన మరియు ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ నిర్వహించారు. డీలర్లు అందరూ రికార్డులు సరిగా నిర్వహించాలని లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించినారు. రైతులందరూ విత్తనం, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరి రసీదు తీసుకోగలరని సూచించినారు. ఈ తనిఖీలలో పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అవమానం

**ఎస్సైపై మెమో వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్**

అక్షర దర్బార్, పరకాల: హిందూ ఆచారాలను అవమానించే చర్యలు ప్రజలు భరించబోరని పరకాల అయ్యప్ప స్వాములు స్పష్టం చేశారు. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఎస్సై అయ్యప్ప దీక్షలో భాగంగా మాల ధరించగా, ఉన్నతాధికారులు అతనికి మెమో జారీ చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ “భారతదేశం హిందూ ధర్మసంస్కృతుల దేశం.. హిందూ మతాచారాలు పాటించడం ఉద్యోగానికి అడ్డంకిగా మారదని అన్నారు. ఇటువంటి కొత్త నియమాలు పెట్టి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం దారుణం” అని విమర్శించారు. ఎస్సైకి జారీ చేసిన మెమోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై స్పందించి అయ్యప్ప స్వాముల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరకాల పట్టణానికి చెందిన కానుగుల గోపీనాథ్, పావుశెట్టి శ్రీనివాస్, సంఘ పురుషోత్తం, పాండు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత పై పలువురు డాక్టర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, ఎస్సీసీ అధికారి గుండెల్లి రాజయ్య డాక్టర్ వాణి సిహెచ్ఓ రాజేంద్రప్రసాద్ యునాని డాక్టర్ రాఘువేందర్ పాఠశాల ఉపాధ్యాయులు వై సురేందర్ అనిల్ కుమార్ ఏ వి ఎల్ కళ్యాణి రాజు లలిత మరియు మొగుళ్ళ పెల్లి వైద్య సిబ్బంది బిక్షపతి,ఏఎన్ఎం శ్రీలత చందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# కళ్యాణం.. కమనీయం..

- కుంకుమేశ్వరాలయంలో పార్వతీ–పరమేశ్వరుల దివ్య కళ్యాణం
- వేడుకల్లో పాల్గొన్న జంటలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో శైవభక్తికి ప్రతీకగా నిలిచిన కుంకుమేశ్వరాలయంలో గురువారం పార్వతీ–పరమేశ్వరుల దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవం దర్శించేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చి క్షేత్ర ప్రాంగణం కిక్కిరిసిపోయింది.రాక్షస సంహారం కోసం దేవతల ఆకాంక్ష మేరకు శివుడు పార్వతీ దేవిని వివాహం చేసుకున్నారని, వారి కుమారుడు సుబ్రహ్మణ్యుడు రాక్షసులను సంహరించి లోకక్షేమన్ని నెలకొల్పాదని పురాణాలు చెబుతున్నాయి. ఆ స్మరణలో భాగంగా ఆదిదంపతులకు కళ్యాణోత్సవం ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఉత్తరద్వారా ఉమామహేశ్వర క్షేత్ర ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ పాపకంటి వీరయ్య శర్మ సమక్షంలో కళ్యాణం నిత్యకృత్యాలన్నింటితో పాటు అంగరంగ వైభవంగా జరిపారు. ఆలయ అర్చకుడు బ్రహ్మశ్రీ కొమ్మలపల్లి సంపత్ కుమార్ శర్మ మాట్లాడుతూ, ఈ క్షేత్రంలో సుబ్రహ్మణ్య షష్టి,కార్తీక మాస ఉత్సవాలు, మహాశివరాత్రి పర్వదినాలలో ఆది దంపతుల కళ్యాణం153 సంవత్సరాలుగా నిరంతరాయంగా జరుగుతున్నాయి అని పేర్కొన్నారు. ఉత్సవాల భాగంగా శుక్రవారం: సాంద్యం, సరస్వతి పూజ, చందనోత్సవం,శనివారం: నాగబలి, తాంబూలోత్సవం,ఆదివారం: స్వామివారి మృగయాత్ర,సోమవారం (డిసెంబర్ 1): అన్నపూజోత్సవం, రథోత్సవం, త్రిశూల స్నానం, ధ్వజావరోహణంతో షష్టి జాతర ముగింపు ఉత్సవాలను సందర్శించే భక్తులందరికీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

### భక్తులకు అన్నప్రసాద వితరణ

కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులందరికీ అన్నప్రసాదాలు అందజేసినట్లు, స్వామివారి దివ్యకళ్యాణంలో పాల్గొని ఆశీర్వాదాలు పొందాలని ఆలయ చైర్మన్ కోలుగూరి రాజేశ్వరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సరోజన, కందుకూరి శ్రీధర్, తోట రవి, గోవింద సంధ్య, ప్రజాపత్ సవలారం, గౌరిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

- పార్టీ కండుకొప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. పులిగిల్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బల్లు రమేష్, సీనియర్ నాయకులు మోహన్‌రావు, సుభాష్ రెడ్డి, రవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ పండుగ రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుగాల సదానందం, సీనియర్ నాయకులు మల్లయ్య, దయ్యాల సురేష్, కొడారి దేవేందర్, కుమారస్వామి, దద్దు మహేందర్, వంగ సుధాకర్, కాసు సంతోష్, దొంగల కాశినాథ్, చేలిక నరేష్, ఇనుగాల సారయ్య, సుదర్శన్, రమేష్, సదానందం, బొల్లె సారయ్య, కొంరయ్య, రవి తదితరులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు పర్నం మల్లారెడ్డి, గోల్కొండ సదానందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రవణ్ కుమార్

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: భూపాలపల్లి జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రాష్ట్రస్థాయికి మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన మురహరి శ్రవణ్ కుమార్ ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి 30 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొంటారు. కార్యక్రమంలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కార్యదర్శి సంగి శరత్, సంయుక్త కార్యదర్శి పదుగుల శివ కుమార్ పాల్గొన్నారు.






## జర్నలిస్టుల దీక్షకు సంఘీభావం

అక్షర దర్బార్, భూపాలపల్లి : గత రెండు సంవత్సరాల క్రితం జర్నలిస్టులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, ఇప్పటివరకు వారికి అసలు స్థలం చూపించకపోవడం చాలా బాధాకరం. ఈ న్యాయమైన డిమాండ్ కోసం జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు డ్యాన్స్ యూనియన్ మద్దతు తెలిపింది. జర్నలిస్టులు రాత్రింబవళ్లు కష్టపడేది వార్త కోసం కాదు.. సమాజంలో మార్పు కోసం. మీలాంటి గొప్ప వృత్తి ప్రతినిధులు ఇలాంటి సమస్యలతో నిరాహార దీక్ష చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని వాపోయారు. మా డాన్స్ యూనియన్ మేమంతా మీ పోరాటానికి మద్దతు తెలుపుతున్నాము. మీ డిమాండ్ న్యాయమైనది, ప్రభుత్వం అధికారులు వెంటనే కేటాయించిన స్థలాన్ని స్పష్టంగా చూపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ తోటకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

అక్షర దర్బార్, పరకాల: పరకాల రూరల్ మండలానికి సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం పరకాల పట్టణ కార్యాలయంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల స్థానిక సంస్థల ఇంచార్జ్ మేకల రాజవీరు హాజరై ప్రతి గ్రామంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా గెలువడం కోసం తగు సూచనలను చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు పసుల బిక్షపతి, కొమ్మిడి మహేందర్ రెడ్డి, బాబు యాదవ్, పుట్ట రవీందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి 'టీ-పోల్' యాప్

- ఎన్నికల వేళ ఈసీ సరికొత్త ప్ర యోగం
- యాప్ ద్వారా ఓటర్ స్లిప్ డౌన్ లోడ్ చేసుకునే అవకాశం
- పోలింగ్ కేంద్రాలను సులభంగా తెలుసుకోవచ్చు
- ఎలక్షన్ ఇబ్బందులపై ఫిర్యాదులకు వెసులుబాటు




అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణను మరింత పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు వీలుగా 'టీ-పోల్ మొబైల్ యాప్'ను అందుబాటులోకి తెచ్చింది. యాప్ ద్వారా ఓటర్ అనేక రకాల సేవలను పొందవచ్చు. యాప్‌ను సంద్శించి ఓటర్లను తమ పోలింగ్ స్టేషన్ వివరాలను తెలుసుకోవచ్చు. అంతేకాదు.. ఓటరు తమ ఓట్ స్లిప్‌లనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనా లేదా సందేహాలు తలెత్తినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఫిర్యాదు స్థితి (స్టేటస్) తెలుసుకునే సౌలభ్యమూ ఉంది. ప్రతి ఓటర్ తన మొబైల్‌లోని ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



# గ్రామాల్లో నామినేషన్ల సందడి

- మొదటి నామినేషన్ దాఖలు చేసిన ఏర్పుల సునీత కుమారస్వామి



అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజే ఎన్నికల వేడి మొదలైంది. ఆయా గ్రామపంచాయతీలలో ఆశావాహులుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు ముహూర్త బలాలు చూసుకుంటూ నామినేషన్లను వేసేందుకు సిద్ధమవుతున్నారు. కేసముద్రం మండలంలో 29 గ్రామపంచాయతీల్లో పోటీలో ఉండే సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు వారికి కేటాయించిన క్లస్టర్లలో నామినేషన్లను అందజేస్తున్నారు.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఏర్పుల సునీత కుమార స్వామీ తన నామినేషన్ గురువారం దాఖలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీలకు సంబంధించిన ఆశావాహులు సైతం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొదటి నామినేషన్ దాఖలు చేసిన ఏర్పుల సునీత మాట్లాడుతూ...ఉప్పరపల్లి గ్రామంలోని సమస్యలను బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో గతంలోనే సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తైన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామంలో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటైన అమలు జరిగిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదని మాటల ప్రభుత్వమని దుయ్యబట్టారు.తనకు అవకాశం ఇస్తే గ్రామ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలబోయిన సారయ్య,సంకు శ్రీనివాస్ రెడ్డి,యాకరాజ్యం, బండారు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ పట్నం ఎన్నికలపై స్టే

- గ్రామంలో మూడే ఎస్టీ కుటుంబాలు.. ఆరుగురు ఓటర్లు
- వారికి సర్పంచ్, మూడు వార్డు స్థానాలు రిజర్వ్
- అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మహబూబ్ పట్నం పంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఒకటే వార్డులో ఉంటే, మిగతా వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారని అక్షింతలు వేసింది. గ్రామంలో మూడు ఎస్టీ కుటుంబాల్లో ఏడుగురు ఓటర్లున్నారు. ఎస్టీలకు సర్పంచ్ పదవితోపాటు మూడు వార్డులు రిజర్వ్ అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు మార్చాలని పలువురు గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించారు. వారి వాదన ప్రకారం.. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మహమూద్‌పట్నం గ్రామ పంచాయతీ నుంచి తండాలు వేరయ్యాయి. అనంతరం మహబూబ్ పట్నంలో 576 ఓటర్లు మిగిలారు. వీరిలో 199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు, 13 మంది ఓసీలు, ఏడుగురు ఎస్టీలు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ప్రస్తుతం సర్పంచ్ స్థానంతో పాటు మూడు వార్డులు ఎస్టీలకు దక్కాయి. కేవలం రెండు కుటుంబాలకు చెందిన వారు సమీప బంధువులు కాగా, ఎవరు ఏ పదవులకు, ఏ పార్టీ నుంచి పోటీచేస్తారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. దీనిపై హైకోర్టు పై విధంగా స్పందించింది.

# మొలుగూరి పూజలు



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. జాతర సందర్భంగా గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరకాల మాజీ శాసనసభ సభ్యులు మొలుగూరి బిక్షపతి, చంద్రకళ దంపతులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు.

# సమావేశం వాయిదా

అక్షరదర్బార్, హనుమకొండ: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డిసెంబర్ 3న జరగాల్సి ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశాన్ని సంస్థ అధ్యక్షులైన జిల్లా కలెక్టర్ వాయిదా వేసినట్లు రెడ్ క్రాస్ సంస్థ హనుమకొండ జిల్లా శాఖ ప్రకటించింది. సవరించిన ప్రకారం డిసెంబర్ 23న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ లోనీ కాన్ఫరెన్స్ హాల్లో జరగనుందని, సభ్యులు ఆహ్వానంగా పరిగణించి నిర్ణీత తేదీ, సమయానికి హాజరుకావాలని కోరింది.

# పత్తిపాక కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు టెంట్లు, రైతులకు కుర్చీలు వంటివి లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.సెంటర్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కాంట అయిన ధాన్యం ట్యాబ్ లో ఎంటర్ చేస్తున్నారా అని కలెక్టర్ అడగగా ట్యాబ్ టెక్నికల్ ప్రాబ్లం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.త్వరగా ట్యాబ్ ను సరిచేపించుకోవాలని సూచించారు.ధాన్యం డబ్బులు త్వరగా పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నీ సంచులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు, తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ఆలస్యం కాకూడదు రవాణా పరంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట కొనుగోలు చేసిన తర్వాత పూర్తి బాధ్యత కేంద్రం నిర్వాహకుల దేనని తెలిపారు.కొనుగోలు చేసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు.రైతులను ఇబ్బందులను గురి చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, తాత్కాలిక మండల వ్యవ సాయ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, ఏపీఎం స్థానిక అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు




అక్షర దర్బార్ శాయంపేట : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి తెలంగాణ ఒలంపియాడ్ పరీక్షలో శాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న దీవెన మొదటి బహుమతి సాధించింది.ఎడ్యు క్వాస్ట్ సీనియర్ విభాగంలో ఎండి రేష్మ మొదటి బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో బి రుస్మిత ప్రథమ బహుమతి సాధించింది. నాలుగు బహుమతులకు గాను మూడు బహుమతులు పాఠశాల విద్యార్థులు సాధించారు.ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శేఖర్ బాబుకు, బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి మరిన్ని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915